క్లుప్తంగా

17 మందికి పట్టాల పంపిణీ



గుడివాడ టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని ఏర్పాటు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. స్థానిక 8వ వార్డు సచివాలయంలో బుధవారం జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు 17 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ ఈ స్థలాలు కేటాయిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోని లబ్ధిదారులకు స్థలాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చింతల భాస్కరరావు, బూత్ కన్వీనర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఆంజనేయ ప్రసాద్, వీఆర్‌ఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



గుడివాడ టౌన్: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని దానిని సద్వినియోగపర్చాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. బుధవారం ఆమె బేతవోలు మున్సిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరీక్షించారు. స్వయంగా తిని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుందని, వాటిని విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహారావు, పోలాసి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ విగ్రహ నిమజ్జం



పమిడిముక్కల: మంటాడ రెడ్డిపాలెంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి 17 రోజులుగా వైభవంగా పూజలు నిర్వహించారు. స్వామి వారిని బుధవారం భారీ ఊరేగింపు, తీన్‌మార్ డప్పులు, డీజే సౌండ్స్‌తో గ్రామంలో ఊరేగించారు. యువకులు రంగులు చల్లుకొంటూ, డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న రైవస్ కాలువలో నిమజ్జనం చేశారు.

పోస్టల్ ఇన్సూరెన్స్‌పై అవగాహన



ముదినేపల్లి రూరల్: గ్రామీణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై ఆ శాఖ ఉద్యోగులు బుధవారం ముదినేపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలు, అర్హతలను ప్రజలకు వివరించారు. ప్రతి వ్యక్తి రూ.10 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఇన్సూరెన్స్ పొందే అవకాశం ఉంటుందని, దీనిపై పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు చెప్పారు. మండలంలోని పోస్టల్ ఆఫీసుల్లో ప్రీమియం చెల్లించవచ్చని తెలిపారు. ముదినేపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ బి.కర్ణప్రసాద్, పలు గ్రామాల పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎఫ్‌ఎ-2 పరీక్షలు



ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్‌ఎ-2 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన బుధవారం విద్యార్థులకు హిందీ, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. 1 నుంచి 10వ తరగతి వరకు నిర్వహిస్తున్న ఈ పరీక్షలు గురువారం జరిగే ఇంగ్లిష్, సోషల్ సబ్జెక్టులతో ముగుస్తాయని ఎంఈఓ కె.నరేష్ కుమార్ తెలిపారు. వడాలి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షలను కాంప్లెక్స్ చైర్మన్ బి.ప్రభుదాస్ పరిశీలించారు. జెడ్పీ హైస్కూల్‌లో పరీక్షలను సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పరిశీలించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం

ఎమ్మెల్యేలు డీఎన్నార్, కైలే

కైకలూరు(కలిదిండి): ప్రజల ఇంటి ముందుకు వైద్యసేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదలంక సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్ మోకా లక్ష్మి, కొండంగి ఎంపీటీసీ సభ్యుడు ఇమ్మానేని లక్ష్మణరావు, మూలలంక ఎంపీటీసీ సభ్యుడు రావా డి బాలు, తిరుమలశెట్టి సుబ్రహ్మణ్యం, ముద్దం గాంధీ, మోకా రామకృష్ణ, సీడీపీవో ఆనంద్, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఉచితంగా సంపూర్ణ వైద్యసేవలను అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తెలిపారు. ముదినేపల్లి మండలం అల్లూరు సచివాలయంలో బుధవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ధ్యేయంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. తాత్కాలిక వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహించడమే కాక ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలు అందిస్తారన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ శీలం రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సతీష్‌బాబు, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, ఎంపీడీవో పి.మల్లీశ్వరి, సీడీపీవో ఆనంద్, వైద్యాధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండవల్లి: పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష సంపూర్ణ రక్షణనిస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. గన్నవరం సచివాలయం వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడారు. బీసీ నాయకుడు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ గుడివాడ శ్రీదేవి, మెండా సురేష్, గుడివాడ తమ్మిస్వామి, ఎంపీడీవో సీకే వెంకట రమణ, సీడీపీఓ ఆనంద్, పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దోసపాడు(పెదపారుపూడి): ప్రతి ఇంటికీ మెరుగైన వైద్య సేవలు అందించటానికే ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని దోసపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం బీపీ, షుగర్, నేత్ర పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా ఏడు రకాల పరీక్షలు చేసి 119 రకాల మందులను పంపిణీ చేస్తారన్నారు. పేదలకు ఉచితంగా నేత్ర పరీక్షలు చేసి కళ్లజోళ్లు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీలు చిగురుపాటి అశోక్‌కుమారి, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, తహసీల్దార్ వి.నాగభూషణం, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, పాములపాడు సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్, ఎస్ఐ పల్లా నాగకళ్యాణి, వైఎస్సార్ సీపీ నాయకులు మూల్పూరి చంద్రశేఖర్, కుమ్మరి రాజేష్, చిగురుపాటి శ్రీధర్ బొల్లవరపు దాసు, పంచాయతీ కార్యదర్శి సాగర రాణి, వీఆర్వో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మండవల్లి మండలం గన్నవరంలో ఆరోగ్య కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



దోసపాడులో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీపీ సురేష్

సంపూర్ణ ఆరోగ్యమే 'సురక్ష' లక్ష్యం

రాపర్ల(పామర్రు): మండల పరిధిలోని రాపర్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ పామర్రు జెడ్పీటీసీ కె.స్వరూపరాణి మాట్లాడుతూ ప్రజలు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఐదు అంచలలో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘ కాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవ జాత శిశువులు, పిల్లలు యువత ఇలా ప్రతి ఒక్కరి ఆరోగ్య అవసరాలను గుర్తించి సమస్యను కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, రాపర్ల సచివాలయ పరిధిలోని గ్రామాల సర్పంచ్ కె. చంద్రశేఖర్‌రావు, ఎం.శ్రీలక్ష్మి, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎం.రాంబాబు, కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వేదాంతం వంశీ కృష్ణ, వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం
–ఉయ్యూరు ఆర్‌డీఓ ఎస్.విజయకుమార్

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఆర్డీఓ ఎస్.విజయకుమార్ సూచించారు. మండలంలోని భద్రిరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న అధ్వర్యంలోని వైద్యబృందం 520 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అవసరమైన వారికి బీపీ, షుగర్, ఈసీజీ, కళ్లె పరీక్షలను, వైఎస్సార్ కంటి వెలుగు కింద పలువురు వృద్ధులకు ఆరోగ్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని ఆర్డీఓ విజయ కుమార్ పరిశీలించారు. వైద్యసేవలపై ఆరా తీశారు. సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యన్నారాయణ, ఎంపీహెచ్‌ఈఓ మాణిక్యం, ఎంపీహెచ్ఎస్ అనిల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిముక్కల: పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విఠల్‌పాల్ తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 561 మంది రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ ప్రారంభించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, వైద్యులు సైరా కటూన్, కార్యదర్శి సుధాకర్ శిబిరాన్ని పర్యవేక్షించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మైనేని కోటేశ్వరరావు, పార్టీ నాయకులు మారపాక మహేష్, తిరుమలరావు, మన్నే కిషోర్ పాల్గొన్నారు.

338 మందికి వైద్య సేవలు..

కూచిపూడి (మొవ్వ): జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల, మధ్య తరగతి వర్గాలకు వరం అని మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం కూచిపూడిలోని సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకట రమణ విజయ లక్ష్మి ప్రారంభించారు. డాక్టర్లు మధు వేదరాజ్, ఏ సాయి కిరణ్, ఏ నిహారిక, జే ఫణి శంకర్, అప్తాలమిక్ అసిస్టెంట్ రాంబాబులు కూచిపూడి, బార్లపూడి గ్రామాల నుంచి విచ్చేసిన రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలుతో పాటు, కంటి వెలుగు పరీక్షలను 132 మంది పురుషులకు, 206 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్ పంచాయితీ కార్యదర్శి ఇస్లావత్ భవాని, సచివాలయ సిబ్బంది, వాలెంట్రీలు వైఎస్సార్ సీపీ నాయకులు కే అమరబాలేశ్వరరావు సహకరించారు.

గుడివాడ టౌన్: స్థానిక పురపాలక సంఘంలోని 26, 27, 28, 29, 30వ వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలకు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్‌జీవీఎస్‌జీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో సురక్ష కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్డీఓ పి.పద్మావతి వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వైద్యశిబిరంలో ప్రసూతి విభాగం వైద్యులు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. కంటి పరీక్షలలో కళ్లజోళ్లు అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తుందన్నారు. ఈ శిబిరంలో పురుషులు 391 మంది, స్త్రీలు 426, చిన్నారులు 6, మొత్తం 823 మందికి వైద్య సేవలందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బూసి ప్రకాష్, వంగలపూడి కనకబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి సాయం అందించిన ఆర్డీఓ

గుడివాడ టౌన్(నందివాడ): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నందివాడ మండల కేంద్రంలో బుధవారం జరిగింది. ఆర్డీఓ పి.పద్మావతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని శాఖల వైద్యులు ఒకేచోట ఏ ర్పాటు చెయ్యడం వలన ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయనేదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆ మె కోరారు. ఈ శిబిరంలో 363 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో మహిళలు 183 మంది, పురుషులు 160, చిన్నారులు 20 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వర రావు, ఏఓ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, సరెళ్ల నాగేశ్వరరావు, మలిరెడ్డి కృష్ణారెడ్డి, కొండపల్లి చంద్రశేఖరరెడ్డి, తోట నాగరాజు, చంద్రశేఖర్, సాగర్ పాల్గొన్నారు.



మెట్లు దిగుతున్న వృద్ధురాలికి సాయపడుతున్న గుడివాడ ఆర్డీఓ పద్మావతి



భద్రిరాజుపాలెం వైద్య శిబిరంలో వివరాలు తెలుసుకుంటున్న ఆర్‌డీఓ విజయకుమార్



పమిడిముక్కల సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విఠల్‌పాల్



కూచిపూడిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్



రాపర్లలో ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ స్వరూపరాణి

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

పామర్రు: గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు బంగారు రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని వైఎస్సార్ సీపీ కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు బాపులపాడు జెడ్పీటీసీ కైలే జ్ఞానమణి అన్నారు. గ్రామంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు బంగారు రమేష్ మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని ఆమె బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, పారిశుద్ధ్య కార్మికుల మేస్త్రి నాగ తదితరులు పాల్గొన్నారు.

బీమా సాయం..

పామర్రు: స్థానిక పారిశుద్ధ్య కార్మికుడు బంగారు రమేష్ (55) అనారోగ్యంతో మృతి చెందగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తతం రూ.10 వేలను మృతుని కుటుంబ సభ్యులకు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు హస్మతుల్లా, సచివాలయం-4 వెల్ఫేర్ అసిస్టెంట్ హుస్సేన్, 8వ వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, రెల్లి సంఘ పెద్దలు దనాల నాంచారయ్య, బంగారు ప్రసాద్ పాల్గొన్నారు.



దేహానికి వేసినివాళులర్పిస్తున్న జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్ఞానమణి

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

జిల్లా హౌసింగ్ పీడీ సూర్యనారాయణ

గుడివాడరూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ సూర్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని శేరీవేల్పూరు గ్రామంలోని జగనన్న కాలనీని హౌసింగ్ అధికారులతో బుధవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. కాలనీలో ఇళ్ల నిర్మాణాలు ఎంత వరకు జరిగాయి, ఇంకా ఎంత మంది ప్రారంభించాలనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా అధికారులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన 5 లక్షల ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రూఫ్ లెవెల్ వేసిన లబ్ధిదారులు సెంట్రింగ్, స్లాబ్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు అవగాహన కల్పించి వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పీడీ ఆదేశించారు. సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మేడేపల్లి ప్రభాకరరావు, హౌసింగ్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రామోజీనాయక్, హౌసింగ్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



జగనన్న కాలనీలో అధికారులకు సూచనలిస్తున్న పీడీ సూర్యనారాయణ

షాపుల లీజు హక్కుల వేలం

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి చెందిన పలు షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న షాపులకు సంబంధించి బుధవారం వేలం నిర్వహించారు. కలిదిండి శ్రీ పాతాళ భోగేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ వేలం నిర్వహించారు. ఆలయానికి చెందిన ఏసీఈ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపులకు వేలంలో గతంలో కంటే హెచ్చు పాటతో 3 సంవత్సరాల కాలానికి లీజు హక్కులు పొందారు. ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

కైకలూరు: రెండు లక్షల పుస్తకాలను చదివానని చెప్పుకునే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గాంధీజీ సిఫార్సుల వల్లే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు పదవి వచ్చిందని చెప్పడం సిగ్గుచేటని దళిత నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు బంటుమిల్లి సాధు కొండయ్య బుధవారం విమర్శించారు. భారత రాజ్యాంగం గురించి పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

నేడు వృద్ధులకు సన్మానం

పామర్రు: ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక హితమ్ స్కూల్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు 10 మందికి సన్మానం నిర్వహిస్తున్నట్లు ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం సభ్యులు ఉపాధ్యాయులు, అందరూ పాల్గొని విజయవతం చేయాలని కోరారు.

రేపు మెగా జాబ్‌మేళా

బంటుమిల్లి: ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఉపాధి కల్పన శాఖలఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఈనెల 6వ తేదీన నిర్వహిస్తామని జిల్లా ఉపాధి కల్పనాధికారి దేవరపల్లి విక్టర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్. శ్రీనివాసరావుబుధవారంఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు.

పెద్దింట్లమ్మ దేవస్థానానికి పెరిగిన ఆదాయం

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో లైసెన్సు హక్కులకు బుధవారం వేలం నిర్వహించారు. వివరాలను ఆలయ ఈవో కేవీ గోపాలరావు వెల్లడించారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు షామియానా, వంట పాత్రలు సరఫరా చేసే లైసెన్సు హక్కునకు గత సంవత్సరం వేలం ద్వారా రూ.2,80,500 ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది రూ.6,11,000లకు ఆదాయం పెరిగిందన్నారు. అమ్మవారికి భక్తులు సమర్పించే తలనీలాలు పోగు చేసుకునే లైసెన్సు హక్కునకు గత సంవత్సరం రూ.49,720 వచ్చిందని, ఈ ఏడాది రూ.51,000లకు పెరిగిందన్నారు. భక్తుల పాద రక్షలు భద్రపర్చే రుసుం తీసుకునే లైసెన్సు హక్కునకు గత సంవత్సరం రూ. 22,000 రాగా, ఈ ఏడాది రూ.30,000లకు ఆదాయం పెరిగిందన్నారు. గుడివాడ భీమేశ్వర స్వామి దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముగం పర్యవేక్షణాధికారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బలే సారంగధర, బలే నరసింహారావు, ఉడిముడి సుబ్బరాజు, మద్దాల సుబ్బలక్ష్మి, ఇంటి ఇందిరమ్మ పాల్గొన్నారు.



కొల్లేటికోట దేవస్థానం వద్ద వేలం నిర్వహిస్తున్న అధికారులు

'ఉపాధి' ప్రణాళిక సిద్ధం చేయాలి

గుడివాడరూరల్: గ్రామాల్లో ఉపాధి పనులను వీలైనంత త్వరగా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది గుర్తించాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగవరం గ్రామంలో ఉపాధి పనుల ప్రణాళిక, పనులు గుర్తించేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలో బుధవారం ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులు, ఇతర వివరాలను సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో గ్రామంలో చేపట్టాల్సిన పనుల వివరాలను మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు గుర్తించి ప్రణాళికలను తయారు చేసి అధికారులకు సమర్పించాలన్నారు. పనులు గుర్తించే సమయంలో రైతులు, గ్రామస్తుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి అనూల, ఉపాధిహామీ పథకం అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



లింగవరం గ్రామంలో ఉపాధి గ్రామ సభలో ఎంపీడీవో, అధికారులు

పురుగులు, తెగుళ్లపై నిఘా

మండవల్లి: మండలంలోని అల్లినగరంలో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్ కుమార్ ఆధ్వర్యాన ప్రతి నెలా మొదటి, మూడో బుధవారం నిర్వహించే పురుగులు, తెగుళ్లపై నిఘా (పెస్ట్ సర్వేలెన్స్) కార్యక్రమాన్ని రైతులతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలంటే పంట పొలాలను నిత్యం పర్యవేక్షణ, సస్యరక్షణ చర్యల అమలు తప్పనిసరి అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సేద్యం ద్వారా ఖర్చు తగ్గుతుందని, అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ నాగవిజయ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.



వరిపైరు పరిశీలిస్తున్న డిజిటల్ సీఆర్పీ గౌతమ్ కుమార్